# స్ట్రాంగ్ రూమ్‌లకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్

**అదిలాబాద్,డిసెంబర్01,సూర్య మేజర్ న్యూస్:**




అదిలాబాద్, బోథ్ అసెంబ్లీ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్‌లకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ నిర్వహించిన జనరల్, పోలీస్ పరిశీలకులు నితిన్ కె పాటిల్, అశోక్ గోయల్.పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్., ఆర్ఓలు ప్రవంతి, చాహత్ బాజ్ పాయ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ఆదిలాబాద్-మంచిర్యాల

నేటి దినపత్రిక **సూర్య**

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్


శనివారం, 02 డిసెంబర్ 2023 2 పేజీలు


# స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్01,సూర్య మేజర్ న్యూస్:**

శాసనసభ నియోజకవర్గ సాధారణ ఎన్నికలు-2023లో భాగంగా నవంబర్ 30వ తేదీన జిల్లాలోని చెన్నూర్ (ఎస్.సి.), బెల్లంపల్లి (ఎస్.సి.), మంచిర్యాల నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్ అనంతరం ఈ నెల 1వ తేదీన నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాల నుండి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రానికి తరలించి స్ట్రాంగ్రూమ్లలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచి సీల్ వేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు బిశ్వజిత్ దత్తా, సజ్జన్ ఆర్, పోలీసు పరిశీలకులు ఆర్.ఇలంగో, బెల్లంపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు పాలనాధికారి (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, చెన్నూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు, మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాములులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాల వారిగా స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగడం ఎన్నికల అధికారుల కృషి, రాజకీయ పార్టీల సహకారంతో సాధ్యపడిందని అన్నారు. ఈ నెల 3న జరిగే కౌంటింగ్ ప్రక్రియ సైతం సజావుగా సాగేందుకు కృషి చేయాలని, ఈ నెల 5వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**




**ఆసిఫాబాద్ ప్రతినిధి 1 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

అసెంబ్లీ నియోజకవర్గ సాధారణ ఎన్నికల్లో భాగంగా నవంబర్ 30వ తేదీన జరిగిన పోలింగ్ అనంతరం ఈనెల 3వ తేదీన జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రాహుల్ మహివాల్, 001-సిర్పూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులతో సమీక్ష నిర్వహించి ఎన్నికలపై అభ్యంతరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలోని 55, 56, 75, 90 పోలింగ్ కేంద్రాల పై వచ్చిన ఫిర్యాదులను 17 ఏ, ప్రిసైడింగ్ అధికారి డైరీ ని ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి జిల్లాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈనెల 3న జరుగనున్న కౌంటింగ్ కొరకు అభ్యర్థులు తమ తరపున పాల్గొని కౌంటింగ్ ఏజెంట్లకు ఫారం 18 సమర్పిస్తే రిటర్నింగ్ అధికారుల ద్వారా అనుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగ దినోత్సవ వేడుకలు

**బెల్లంపల్లి డిసెంబర్ 01 సూర్య మేజర్ న్యూస్.**

డిసెంబర్ 3వ తేదీన బెల్లంపల్లి ఏరియా గోలేటిలో జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిఎం రవిప్రసాద్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 3 ఉదయం 9గంటలకు సి ఈ ఆర్ . క్లబ్బులో ఏరియాలోని దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని, క్రీడ పోటీల్లో పాల్గొన్న ప్రతి దివ్యాంగులకు బహుమతుల ప్రధానం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో దివ్యాంగులు పాటిస్పేట్ చేసి విజయవంతం చేయాలని వారు కోరారు.



## నిజాం పాలనకు చరమగీతం పాడే

# రోజులు రాబోతున్నాయి

**-మంచిర్యాలలో మా గెలుపు ఖాయం**
**- వాగ్దానాలు అమలుచేసి ప్రజా సేవకుడిగా ఉంటా**
**- మాజీ ఎమ్మెల్సీ, మంచిర్యాల ప్రేమ్ సాగర్ రావు**

**మంచిర్యాల, డిసెంబర్ 01 సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో కొనసాగుతున్న నిజాం పాలనకు చరమగీతం పాడే రోజులు రాబోతున్నాయని,మంచిర్యాల నియోజకవర్గంలో భారీ మెజార్టీతో మా గెలుపు ఖాయమైందని మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ గెలుపుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.గత ఎనిమిది సంవత్సరాల నుంచి రాజకీయాలకు సంబంధం లేకుండా కొక్కిరాల రఘుపతిరావు ట్రస్టు ద్వారా ప్రజా సేవకే నా జీవితాన్ని అంకితం చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాదు జిల్లాలోని ఇంద్రవెళ్ళిలో జరిగిన సభతో కాంగ్రెస్‌కు ప్రజలలో ఆదరణ పెరిగిందని,అంతె కాకుండా బట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర,నస్పూర్‌లో ఏఐసిసి అధ్యక్షుల ఖర్గె ఆద్వర్యంలో చేపట్టిన బహిరంగ జభతో కాంగ్రెస్ పై భరోసా పెరిగిందని అన్నారు.ఈనెల 3 వ తేదీన విడుదలయ్యే ఎన్నికల ఫలితాల్లో గెలుపుమాదేనని ధీమా వ్యక్తంచేశారు. గెలిచిన తర్వాత నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కరమే ధ్యేయంగా ముందుకు వెళ్తానన్నారు. మంచిర్యాల నియోకవర్గంలో పాత్రికేయుల నివాసం కోసం ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత హంగు ఆర్భాటాలకు తావు లేకుండా పని చేస్తానన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేసి ప్రజాసేవకుడిగా ఉంటానన్నారు.నా గెలుపునకు కృషి చేసిన నాయకులకు,కార్యకర్తలకు సొంత అన్నగా,తమ్ముడిగా ఉంటానన్నారు. నియోజకవర్గ సమస్యల పై తనకు అవగాహన ఉందని, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.



బడుగు, బలహీన వర్గాల ప్రజలు నియోజకవర్గంలో మార్పు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజాకూటమికి ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కొరకు స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 1డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గాలకు నవంబర్ 30వ తేదీన జరిగిన పోలింగ్ అనంతరం ఈనెల 3వ తేదీన కౌంటింగ్ కార్యక్రమం ఉన్నందున కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వి వి ప్యాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి సీల్ వేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శుక్రవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాహుల్ మహివాల్, ఎస్ పి సురేష్ కుమార్, 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు దీపక్ తివారి,



దాసరి వేణు లతో కలిసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచి గదులకు సీల్ వేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ పి అచ్చేశ్వర రావు, డి.ఎస్.పి లు వెంకటరమణ, కరుణాకర్, ఆర్డీవో, తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



భారీ బందోబస్తు మధ్య

## ఈవీఎంల తరలింపు



**ముధోల్,డిసెంబర్ 01 సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ నియోజకవర్గంలోని ఆయా పోలింగ్ కేంద్రాల నుండి తీసుకువచ్చిన ఈవీఎంలను గురువారం ముధోల్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర కళాశాలలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు.ఈనెల 3వ తేదీన అసెంబ్లీ ఓట్ల లెక్కింపు సందర్భంగా శుక్రవారం రోజున భారీ పోలీసు బలగాల మధ్య వాటిని నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు తరలించారు.

## షార్ట్ సర్క్యూట్ తో పత్తి దగ్ధం



**తానూరు,డిసెంబర్ 01 సూర్య మేజర్ న్యూస్:**

తానూరు మండలంలోని బోసి గ్రామానికి చెందిన సబ్బన్ సాయినాథ్ తన ఇంటిముందు నిలువ ఉంచిన పత్తి విద్యుత్ తీగల షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమైంది. వివరాల్లోకి వెళితే... బోసి గ్రామానికి చెందిన సబ్బన్ సాయినాథ్ తన ఇంటి ముందు ఖాళీ స్థలంలో పత్తి చేను నుండి తీసిన పత్తి నిలువను ఉంచాడు. గురువారం రోజున ఇంటిముందు గల విద్యుత్ తీగల షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించాయి. గమనించిన కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు మంటలను ఆర్పే లోగా 2 క్వింటాళ్ల వరకు పత్తి దగ్ధమైనట్లు బాధిత రైతు తెలిపాడు.

## పాఠశాలలో ఘనంగా "ఎయిడ్స్ డే" అవగాహన కార్యక్రమం

**భైంసా,డిసెంబర్ 01 సూర్య మేజర్ న్యూస్:**

భైంసా మండలంలోని మహగాం గ్రామంలో గల ఆచార్య పాఠశాలలో శుక్రవారం "ఎయిడ్స్ డే" సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అంటువ్యాధి కాదన్నారు. అంతేకాకుండా అసురక్షిత లైంగిక సంబంధాల వల్ల ఈ వ్యాధి బారినపడి అనేకమంది మృత్యువాత పడుతున్నారని విద్యార్థులకు వివరించారు.అదేవిధంగా విద్యార్థులు ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



